క్లుప్తంగా

పీఆర్‌సీని అమలు చేయాలని నిరసన



కాళేశ్వరం: పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని మహదేవపూర్ మండలం కన్నెపల్లిలోని కేటీపీపీ పంపుహౌస్ వద్ద విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇంజనీర్ సాదిక్‌పాషా, జేపీఏలు అశోక్, నరేశ్, జగదీష్, ఆర్టిజన్ కార్మికులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజబాపు, మల్లయ్య, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



కాటారం: వైద్య విద్యార్థి ప్రీతి మృతికి సంతాపం తెలుపుతూ మంగళవారం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ.. ప్రీతిని వేధించి మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీనియర్ విద్యార్థి సైఫ్ వేధిస్తున్నాడని ప్రీతి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని ప్రిన్సిపాల్, ఎచ్‌ఓడీని సస్పెండ్ చేయాలని అన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను నియంత్రించలేని విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుగుల రాజన్న, అధ్యక్షుడు రామిళ్ల రాకేశ్, మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్, విద్యార్థి సంఘం నాయకులు రూబీన్, ప్రశాంత్, ఏలిషా, శ్రీకాంత్, వాసంపల్లి వేణు, బీరెల్లి మహేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్‌డే వేడుకలు



భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలో టైలర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు మొగిలి హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఫిబ్రవరి 28న కుట్టు మిషన్ కనుగొన్న విలియమ్స్‌హెమ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏడాది వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి రఘు, కోశాధికారి మాటూరి రమణాచారి, ఉపాధ్యక్షులు సురేష్‌చారి, శ్రీనివాస్, రవి, రామకృష్ణ, రాజ్‌కుమార్, సతీష్ మధుకర్, బాలయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన బండారి రామస్వామిని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మంగళ్లపెల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామిని ఎన్నుకుని నియామక పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు మాదిగలంతా ఏకతాటిపై వచ్చి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బండారి రాజు, బండారి ఆంధ్రయ్య, దొమ్మేటి రవి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మల్హర్: మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన శనిగారం పోషయ్య కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో బాధితుడిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి మంగళవారం పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



కాటారం: సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మహదేవపూర్: సెన్స్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

చిట్యాల: మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చల్లగరిగలోని రైజింగ్ సన్ హైస్కూల్‌తో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఆయా పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం పోటీలను న్విహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాజ్ మహ్మద్, రైజింగ్‌సన్ ప్రిన్సిపాల్ ఆకుల రమేశ్, ప్రధానోపాధ్యాయలు రఘుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సైన్స్‌ఫేర్ ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు స్వయంగా ఎంతో నైపుణ్యతతో తయారు చేసిన పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రతి ప్రయోగం రూపకల్పన, పనితీరు, ఆవశ్యకత గూర్చి విద్యార్థులు వీక్షకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ దశ నుండే శాస్త్రీయ దృక్పథంను అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్ర సాంకేతికను మంచికి వినియోగిస్తూ దేశ అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో సైన్స్‌పై మక్కువను పెంపొందించే దిశగా పాఠశాలలో తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బి.వి.రావు, అనీష్, వెంకట్రాజం పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలలో..

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రూపొందించిన ప్రదర్శించిన పలు సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయినులు విజయ, నళిని, శ్రీమాత, సహన, శోభారాణి, దేవేంద్ర, సరిత, జ్యోత్స్న, పద్మ, నవ్య, శ్రీలత, రాజమణి, శ్రీవాణి, లక్ష్మి పాల్గొన్నారు.

మహదేవపూర్: మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సస్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ రాజు, రమేశ్, రజిత ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమేశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మున్నయ్య, పరుశరాములు, రవీందర్, అధ్యాపకేతర బృందం వేణుగోపాల్, రవీందర్, వెంకటయ్య, కరీంబి, శివ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

టేకుమట్ల(రేగొండ): ప్రతీ విద్యార్థి సీవీ రామన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని రేగొండ మండలంలోని రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీవీ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కాటారం: సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



చిట్యాల: కాకతీయ హైస్కూల్‌లో..



రేగొండ మండలం రామన్నగూడెంతండాలో..

సైన్స్ ల్యాబ్ గది ప్రారంభం



సైన్స్ ల్యాబ్ గదిని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

చిట్యాల: మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ ల్యాబ్ గదిని జెడ్పీటీసీ గొర్రె సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.2.30 లక్షల విలువ గల సైన్స్ ల్యాబ్ పరికరాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు కనబరిచిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి ప్రతిభవంతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, ఎస్‌ఎంసీ చైర్మన్ గుండెకారి రమేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

చిట్యాల: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థినులు జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 బంగారు, 7 కాంస్య, 12 వెండి పథకాలను సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినులను ఉపాధ్యాయినులు, తైక్వాండో కోచ్ కుమారి శ్రావణి అభినందించారు.

మహిళలకు క్రీడా పోటీలు



మాట్లాడుతున్న తుకారాం

భూపాలపల్లి రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఏరియా మహిళలకు సింగరేణి ఆధ్వర్యంలో టాగ్ ఆఫ్ వార్, త్రో బాల్‌గేమ్, బాంబ్ ఇన్ సిటి గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ అజ్మీరా తుకారాం తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో సింగరేణి సేవా సమితి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1000 క్వార్టర్స్ కాలనీలో మార్చి 3న, కృష్ణకాలనీ మహిళలకు అంబేడ్కర్ స్టేడియంలో మార్చి 4న క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు మార్చి 8న అంబేడ్కర్ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి అధికారులు శ్యామ్ ప్రసాద్, సేవా ఆకోఆర్డినేటర్ ప్రవీణ్, సేవా సెక్రెటరీ లక్ష్మి, సభ్యులు పుష్పలత, అరుణ, కవిత, శిరీషా, ఫాతిమా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్‌పై శిక్షణ



సోప్ పిట్ ఏర్పాటును వివరిస్తున్న అధికారులు

కాటారం: స్వచ్ఛ భారత్ మిషన్ రెండవ దశ అమలుపై ఎస్బీఎం అధికారులు మండలంలో నిర్వహిస్తున్న శిక్షణ మంగళవారం కొనసాగింది. రెండవ రోజులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు అధికారులు కొత్తపల్లిలో ఫీల్డ్ ట్రైనింగ్ నిర్వహించారు. విలేజ్ మ్యాప్ తయారు చేసి గ్రామంలో ఉన్న పరిస్థితులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందికి వివరించారు. ఒకే గుంత ఉన్న మరుగుదొడ్డికి రెండు గుంతల విధానం, కమ్యూనిటీ సోప్ పెట్ గురించి టెక్నికల్ అంశాలను పాటిస్తూ ప్రత్యక్షంగా స్వచ్ఛ భారత్ మిషన్ అధికారులు వివరించారు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామంలో ఇంటింటా తిరిగి వారి సానిటేషన్ స్థితిగతులపై సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఎం జిల్లా అధికారులు వెంకటేష్, నాగేందర్‌రెడ్డి, ఎంపీఓ ఉపేంద్రయ్య, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న రాఘునాథరెడ్డి



రేగొండలో మాట్లాడుతున్న మురళీధర్‌గౌడ్.

చిట్యాల: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిదని బీజేపీ వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ రఘునాథరెడ్డి అన్నారు. మండలంలోని నవాబుపేట, చింతకుంటరామయ్యపల్లి గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని మన నిధులు మన నియామకాలు మనకే వస్తాయని ప్రజలు, యువకులు, విద్యార్థులు అందరూ ఉద్యమంలో పాల్గొని ఎందరో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. కానీ ప్రత్యేక రాష్ట్రంలో ఒక నియంత రజాకారుల పాలన కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకుండా కేంద్రంపై నింద మోపడం అబద్ధాలు ప్రచారం చేయడమే కల్వకుంట్ల ఫ్యామిలీ పనిగా పెట్టుకుందని ఆరోపించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు, జిల్లా కార్యదర్శి మోర్తాల రాజేందర్, నాయకులు గుండ సురేష్, రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, గొప్పగాని రాజు, రాఘవరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల(రేగొండ): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మురళీధర్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి బీజేపీ ప్రజాగోస యాత్ర కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ప్రజలు విసుగు చెందారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిశీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు లింగంపెల్లి ప్రసాద్‌రావు, సుంకరి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

మహాముత్తారం: మండలంలోని ములుగుపల్లి ఒకటి, రెండవ కేంద్రంతో పాటు బొగ్గులపల్లి, దుంపిళ్లపల్లి, పోలారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మహాముత్తారం ఏపీఎం రామకృష్ణ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. సమయపాలన పాటించాలని అదే విధంగా ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం పిల్లలకు ఆహార పదార్థాలను అందించాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు.

ఇసుక క్వారీతో ప్రజలకు ప్రయోజనం



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ స్వర్ణలత

పలిమెల: ఇసుక క్వారీ ఏర్పాటుతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం ఉంటుందని జాయింట్ కలెక్టర్ స్వర్ణలత అన్నారు. మండలపరిధిలోని పంకెన గ్రామంలో ఇసుక క్వారీల ఏర్పాటు కోసం జాయింట్ కలెక్టర్ స్వర్ణలత మంగళవారం అధికారుల ఆధ్వర్యంలో ప్రజాఅభిప్రాయ సేకరణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక క్వారీలతో ప్రజలకు ఆర్థిక లబ్ధితో పాటు ఉపాధి కలుగుతుందన్నారు. ప్రజల అభిప్రాయం ప్రకారమే క్వారీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పంకెనకు రెండు క్వారీలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సునీత, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌క్రైమ్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మహాముత్తారం: ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు, యువకులకు సైబర్ క్రైమ్‌తో పాటు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు

ఎస్ఎస్‌తాడ్వాయి: అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని పస్రా సీఐ శంకర్ గొత్తికోయలకు సూచించారు. మంగళవారం మండలంలోని కొడిశాల గొత్తికోయగూడెంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గూడెంలోని ఇంటింటిని సోదాలు చేశారు. కొత్త వ్యక్తులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గూడెంలోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మవోయిస్టులకు సహకరిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గూడెంలో ఎమైనా సమస్యలు ఉన్నా సమరస్యంగా పరిష్కరించుకోవాలని చెప్పారు.

సేవాలాల్ జయంతి వేడుకలు



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మహాముత్తారం: సేవాలాల్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని పెగడపల్లి తండాలో మంగళవారం లంబాడీలు జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తండాలోని కుల పెద్ద ఇంటి వద్ద సేవాలాల్, మేరియమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లాజల్లా గొడ్డుగోదా చల్లంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం మహిళలు దాండియా ఆడారు. ఈ కార్యక్రమంలో మహిళలు, తండావాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం



చిట్యాల: కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చిట్యాల: అంధత్వ నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ మంగళవారం ప్రారంభించారు. అలాగే లబ్ధిదారలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామేరబోయిన నారాయణరావు, ఎపీఎం మంజుల, అజ్మీరా కిరణ్ నాయక్, సదానందం, వైద్యులు మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గోనె పద్మ అన్నారు. మల్లారం గ్రామంలో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం పద్మ ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్న వారికి అద్దాలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాష్‌రావు, రైతు బంధు సమితీ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ జోరుక సదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి, నవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గాలి చంద్రమౌళితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం రూపుదిద్దుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి సుమత పాల్గొన్నారు.



మల్హర్: పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్



మొగుళ్లపల్లి: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

భయంతోనే ఎన్నికలు నిర్వహించడం లేదు



సమావేశంలో మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

భూపాలపల్లి రూరల్: ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ సింగరేణిలో గుర్తింపు సంఘంఎ న్నికలు నిర్వహించడం లేదని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ గెస్ట్ హౌజ్‌లో ఐఎన్‌టీయూసీ భూపాలపల్లి బ్రాంచీ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనక్‌ప్రసాద్ హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, అన్ని ప్రాంతాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించన ఐఎన్‌టీయూసీ ప్లినరీ సమావేశాల్లో ఎన్‌టీయూసీ జాతీయ జనరల్ సెక్రెటరీగా తిరిగి ఎన్నుకోబడిన జనక్‌ప్రసాద్‌ను కార్మిక సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు రాజేందర్, బ్రాంచ్ నాయకులు రాములు, శంకర్, కృష్ణ, భాస్కర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.